RNI No :TELTEL2022/83073

# వేద న్యూస్

దినపత్రిక

వరంగల్ | బుధవారం | పేజీలు : 4
సంపుటి : 3, సంచిక : 143 | ఏప్రిల్ 30, 2025 | వెల : రూ.3-00



విద్య వ్యాపారం కాదు..!

4లో..



## రాజకీయాలలో విలువలు పాటించిన నేత వాజపేయ్

**వేద న్యూస్, రంగారెడ్డి ప్రతినిధి :**

దేశ రాజకీయాలలో నైతిక విలువలకు ప్రాధాన్యం ఇచ్చిన ఏకైక నాయకుడు మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయ్ అని భారతీయ జనతా పార్టీ ఉమ్మడి నల్గొండ జిల్లా మాజీ అధ్యక్షులు సీనియర్ బిజెపి నాయకులు చందుపట్ల వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం వాజపేయ్ శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకొని పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేస్తూ వాజపేయ్ దురదృష్టి వల్లనే భారత్ ప్రపంచ దేశాలతో పోటీ పడుతోందని కొనియాడారు. పార్లమెంట్ లోఒక్క ఓటు తేడాతో ప్రధానమంత్రి పదవిని నిజాయితీతో వదులుకున్నారని తెలిపారు. నేటి రాజకీయ నాయకులు ఆయన అడుగుజాడల్లో నడవవలసిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం మన భారత ప్రధాని నరేంద్ర మోడీ కూడా ఆయన అడుగుజాడల్లో నడుస్తూ ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేస్తూనే, దేశంలో శాంతి భద్రతల పరిరక్షణకు నిరంతరం శ్రమిస్తున్న నరేంద్ర మోడీకీ కూడా మనమంతా మద్దతుగా భరోసా ఇవ్వాల్సిన అవసరం ఏర్పడిందని, నేటి యువత కూడా అటల్ బిహారీ వాజ్పాయ్ అడుగుజాడల్లో పయనిస్తూ భారతదేశ ఔన్నత్యాన్ని ఇనుమడింప చేయాలని వెంకటేశ్వరరావు కోరారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత..!

**వేద న్యూస్,మిర్యాలగూడ ప్రతినిధి :**

అక్రమంగా ఇసుకను సరఫరా చేస్తున్న ట్రాక్టర్‌ను మిర్యాలగూడ రూరల్ పోలీసులు పట్టుకున్నారు. మిర్యాలగూడ పరిధిలోని యాదగిరి పల్లి క్రాస్ రోడ్డు వద్ద పోలీసులు తనిఖీ చేస్తుండగా కాల్వపల్లి గ్రామానికి చెందిన కళ్లెం ఎల్లయ్యకు సంబంధించిన, అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకొని స్టేషనుకు తరలించి కేసు నమోదు చేశామని మిర్యాలగూడ రూరల్ ఎస్సై లక్ష్మయ్య తెలిపారు.

## బిఆర్ఎస్ నుండి పాడిశెట్టి గణేష్ సస్పెండ్

**వేద న్యూస్, శాయంపేట:**

పాడిశెట్టి గణేష్ ను బిఆర్ఎస్ పార్టీ నుండి సస్పెండ్ చేస్తూ బిఆర్ఎస్ అధిష్టానం నిర్ణయం తీసుకుంది. పార్టీ క్రమ శిక్షణ ఉల్లంఘన వచ్చిన పిర్యాదుతో మండల అధ్యక్షుడు గంగుల మనోహర్ రెడ్డి ఈ నిర్ణయం తీసుకున్నారు. స్వయంగా తన ముందు కూడా పార్టీకి వ్యతిరేకంగా కార్యక్రమాలు నిర్వహిస్తుండగా చాలా సార్లు హెచ్చరించడం జరిగిందన్నారు. పార్టీ సమావేశాలకు పిలువలేదు అని, పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటూ పార్టీ కి వ్యతిరేకంగా కార్యక్రమాలు నిర్వహిస్తుండగా పాడిశెట్టి గణేష్ సస్పెండ్ చేస్తూ బిఆర్ఎస్ అధిష్టానం నిర్ణయం ఈ తీసుకుంది అని మండల అధ్యక్షుడు గంగుల మనోహర్ రెడ్డి తెలిపారు.



ముఖ్యమంత్రి సహాయ నిధి
పేదలకు వరం
ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి
వేద న్యూస్, శాయంపేట: 4లో..



# భూ భారతితో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

## రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**వేద న్యూస్, వరంగల్ జిల్లా**

భూ భారతి చట్టంలో ప్రతి భూ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని.. రైతులకు భూ భారతి చట్టం శ్రీరామరక్ష అని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. భూ భారతి-2025 చట్టంపై నిర్వహిస్తున్న అవగాహన సదస్సుల్లో భాగంగా మంగళవారం వరంగల్ పట్టణంలోని నాని గార్డెన్స్‌లో రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అమల్లోకి తీసుకువచ్చిన భూభారత్ చట్టం అవగాహన సదస్సులో రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, నగర మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖేడే లతో కలసి పాల్గొన్నారు. సభా ప్రారంభానికి ముందుగా తెలంగాణ రాష్ట్ర గీతం ఆలపించారు. ఈ సందర్భంగా భూభారతి చట్టంపై ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించారు.

ఈ అవగాహన సదస్సులో ముందుగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న భూభారతి చట్టంలోని అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రదర్శించగా అందులోని అంశాలను జిల్లా కలెక్టర్ సత్య శారద కూలంకషంగా వివరించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో నెలకొన్న భూ సమస్యల పరిష్కారానికి దేశంలోని 18 రాష్ట్రాలకు చెందిన రెవెన్యూ చట్టాలను క్షుణ్ణంగా పరిశీలించామని, దేశానికి రోల్ మోడల్‌గా భూభారతి చట్టాన్ని రాష్ట్రంలో అమల్లోకి తీసుకు వచ్చామని అన్నారు. రైతుల వారసత్వంగా వచ్చే భూమిలో అనుభవించలేక అనేక సమస్యలు ఏర్పడ్డ ఈ ధరణి నుంచి చిన్న చిన్న సమస్యలు మార్చుకొనుటకు ప్రతిదీ కోర్టు ద్వారా పరిష్కరించుటకై నిరుపేద రైతులకు సాధ్యం కాలేదని, కానీ ప్రస్తుతం ఉన్న ప్రజా పాలన ప్రభుత్వ రైతు శ్రేయస్సు కోసం సమస్యలు పరిష్కరించుటకు రెండంచల వ్యవస్థను తీసుకువచ్చి రైతులకు అండగా నిలిచిందని అన్నారు. భూ భారతి చట్టం రైతుల పాలిట భద్రత నేస్తం అని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం పేదలకు ఉపయోగపడే విధంగా చట్టాలను అమల్లోకి తీసుకువస్తుందన్నారు. వివిధ రాష్ట్రాలకు చెందిన రెవెన్యూ చట్టాలను అందులోని అంశాలను పరిశీలించి, రాష్ట్ర వ్యాప్తంగా మేధావులు, రైతులు సలహాలు సూచనలతో రూపొందించిన మార్గదర్శకాలతో భూభారతి చట్టాన్ని తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు. దేశంలోనే భూ సమస్యల పరిష్కారం కోసం అద్భుతమైన భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామన్నారు. ఈ చట్టంలో ఫలితాలను చూడాలని రాష్ట్రంలోని నాలుగు మండలాలను పైలెట్ ప్రాజెక్ట్ గా ఎంపిక చేసినట్లు తెలిపారు. భూభారతి చట్టం పై రాష్ట్రంలోని అన్నీ మండలాల్లో అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భూ సమస్యలు ఉన్న మీ ఇంటి వద్దకే రెవెన్యూ అధికారులను పంపించి సాధ్యాసాధ్యాలను పరిశీలించి వాటిని పరిష్కరిస్తారని అన్నారు. 2020లో వచ్చిన ధరణి చట్టానికి భూ సమస్యలను పరిష్కరించే ఎలాంటి రూల్స్ లేవన్నారు. ప్రతి భూ సమస్య పరిష్కారానికి భూభారతి చట్టంలో మార్గాలు ఉన్నాయన్నారు. సాదా బైనమా అంశాలను ధరణిలో పొందు పరచలేదన్నారు. ధరణి విషయమై భూ సమస్యల పరిష్కారం కోసం కోర్టుల వరకు వెళ్లినా పరిష్కారం కాలేదన్నారు. రాష్ట్రంలో అప్పుల భారం ఉన్నా కూడా పేదవాడి కలను సాకారం చేసేందుకు నాలుగు లక్షల ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందన్నారు. పేదవారికి చెందిన భూమిని పేదవారికే ఇచ్చేందుకు భూ భారతి చట్టం తోడ్పడుతుందన్నారు. ఏ ఒక్క నిరుపేద రైతన్న ఏ ఆఫీస్ చుట్టూ తిరిగినవసరం లేదని, మీ ముందుకే అధికారులు వస్తారని అన్నారు. రైతులకు ఒక్క పైసా కూడా ఖర్చు లేనివిధంగా భూ భారతి చట్టం ద్వారా భూ సమస్య పరిష్కారానికి ఉపయోగపడుతుందన్నారు. అప్లికేషన్ ఫారాన్ని

# నేడు జర్నలిస్టుల కోసం నిరసన దీక్ష

**వేద న్యూస్, వరంగల్ టౌన్:**



నేడు బుధవారం బీజేపీ వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో అర్హత కలిగిన జర్నలిస్టులకు రాష్ట్ర ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ శాంతియుత నిరసన దీక్ష చేపట్టనున్నట్లు బీజేపీ జిల్లా కార్యదర్శి గోకె వెంకటేష్ తెలిపారు. ఈ సందర్భంగా గోకె వెంకటేష్ మాట్లాడుతూ పత్రికా రంగం సమాజానికి నాల్గవ స్తంభంలా పనిచేస్తున్న విషయం అందరికీ తెలిసిందే అని అలాంటి పత్రిక రంగంలో ఉన్న జర్నలిస్టులు నిత్యం ప్రజల సమస్యలు వెలికి తీసి, ప్రజాస్వామ్యానికి బలాన్ని చేకూరుస్తూన్నారు. ఇలాంటి కీలక పాత్ర పోషించే జర్నలిస్టులకు జీవన భద్రత కల్పించటంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను, అర్హులైన జర్నలిస్టులకు అందజేస్తామని గత బీఆర్ఎస్ ప్రభుత్వం హామీ ఇచ్చింది. తరువాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పీఎం అవాస్ యోజన పథకం కింద నిర్మించిన ఇళ్లకు "ఇందిరమ్మ ఇల్లు"గా పేరు చేంజ్ చేసి ప్రచారం చేసుకోవడమే కాక, ఇప్పటి అర్హులైన జర్నలిస్టులకు ఇళ్లను ఇచ్చింది లేదని అన్నారు. ఇక గత పదిహేను రోజులుగా జర్నలిస్టులు శాంతియుతంగా ధర్నాలు నిర్వహిస్తూ తమ హక్కుల కోసం రోడ్డెక్కి నిరసనలు తెలియజేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వానికి చీమకుట్టినట్టుగా కూడా లేదని అన్నారు. వారికి మద్దతుగా నేడు బుధవారం హనుమకొండ లోని ఏకశిలా పార్క్ లో బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవి కుమార్ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు మద్దతుగా శాంతియుత నిరసన దీక్ష చేపట్టనున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టుల హక్కుల కోసం పోరాడే ప్రతి ఒక్కరూ పాల్గొనాల్సిందిగా పిలుపునిచ్చారు.



# దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు

**వేద న్యూస్ శాయంపేట:**

భూపాలపల్లి నియోజకవర్గం శాయంపేట మండలంలోని మాందారిపేట గ్రామంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ముందుగా ఎమ్మెల్యేకు గ్రామస్తులు, నాయకులు శాలువాలు కప్పి స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ రైతులు మద్దతు ధర పొందాలంటే ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకే వరి ధాన్యాన్ని తీసుకురావాలన్నారు. దళారులను నమ్మి మోసపోకుండా జాగ్రత్తపడాలని రైతులకు సూచించారు. ధాన్యం తీసుకురాబోతున్న రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే అక్కడున్న వివిధ శాఖల అధికారులకు ఆదేశించారు. కొనుగోలు ప్రక్రియ సాఫీగా సాగేలా అధికారులు ప్రతిరోజూ పర్యవేక్షణ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ నేతలు, వివిధ శాఖల అధికారులు, కార్యకర్తలు, రైతులు, గ్రామస్తులు ఉన్నారు.

# అంగన్‌వాడీలో సమయపాలన

## చింతలపల్లిలో చిన్నారులకు టీచర్ మాలతి చక్కటి బోధన

**వేద న్యూస్, ఎల్కతుర్తి:**



ఎల్కతుర్తి మండల పరిధిలోని చింతలపల్లిలో అంగన్‌వాడీ టీచర్ సుకినె మాలతి సమయపాలన పాటిస్తూ.. గ్రామస్తుల మన్ననలు పొందుతున్నారు. ఉదయాన్నే స్కూల్ ఓపెన్ చేస్తూ.. అక్షరమాలతో పాటు చిన్న కథలు పిల్లలకు బోధిస్తున్నారు. చిన్నారుల పసి మనసుల్లో విద్య పట్ల సానుకూల దృక్పథం కలిగేలా తనవంతు ప్రయత్నం శక్తి వంచన లేకుండా చేస్తున్నారు. పౌష్టికాహారం పట్ల చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు అవగాహన కల్పిస్తున్నారు. ఐసీడీఎస్ ప్రాజెక్టులో భాగంగా సర్కారు అందజేసే బాలామృతం, గుడ్లు, పాలు, ఇతర ఆహార పదార్థాలు అందజేస్తున్నారు. చిన్నారుల హెల్త్ విషయమై అంగన్‌వాడీ సిబ్బందితో పాటు తల్లిదండ్రులకు, గ్రామస్తులకు చక్కటి అవేర్‌నెస్ కల్పిస్తున్నారు. పౌష్టికాహారంతోనే పుష్టి కలుగుతుందని వెల్లడిస్తున్నారు. అంగన్‌వాడీ టీచర్ మాలతి పనితీరు పట్ల గ్రామస్తులు, చిన్నారుల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



4లో..

ఉపాధి హామీ పనులను పరిశీలించిన
అదనపు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి

## కిడ్నీ ఆపరేషన్ విజయవంతం

**వేద న్యూస్,రంగారెడ్డి ప్రతినిధి :**



రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణానికిచెందిన ప్రముఖ న్యాయవాది సోషల్ యాక్టివిటీస్ట్ ట్రాన్స్ జెండర్ కమ్యూనిటీ లీగల్ అడ్వైజర్ అయిన మాతా శ్రీ జానకమ్మకి నగరంలోని సీజన్స్ హాస్పిటల్ లో కిడ్నీ ఆపరేషన్ విజయ వంతంగా పూర్తి చేసినట్లు వైద్యులు తెలిపారు. ప్రముఖ యూరాలజిస్ట్ రామకృష్ణ ప్రసాద్ వారి బృందం ఆధ్వర్యంలో మూడు గంటల పాటు శ్రమించి చికిత్సను విజయవంతం చేసినట్లు తెలిపారు. ఈ రాళ్ళు ఏర్పడడానికి ప్రధాన కారణం తగినంత నీరు సేవించకపోవడం ప్రస్తుత పరిస్థితుల్లో తీసుకుంటున్న కల్తీ ఆహార పదార్థాలు నిద్రలేమి వీటికి ప్రధాన కారణమని వారు పేర్కొన్నారు. ప్రస్తుతం జానకమ్మ ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు తెలిపారు. సుమారు 20 గ్రాముల రాళ్లను వెలికి తీశారు. ప్రస్తుతం న్యాయవాది మాతా శ్రీ జానకమ్మ కోలుకుంటున్నారు.

## ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వ పాలన

– తెలంగాణ బీసీ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్



**వేద న్యూస్, రంగారెడ్డి ప్రతినిధి :**

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజా ప్రభుత్వం తన పాలన కొనసాగిస్తుందని తెలంగాణ బిసి స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ అన్నారు. తెలంగాణకు ప్రత్యేక సాంస్కృతి సాంప్రదాయాలు ఉన్నాయని, ప్రత్యేక రాష్ట్రం కోసం దశాబ్దాల పోరాటం జరిగిందని, విద్యార్థులు, కార్మికులు, రైతులు, మహిళల పోరాటం వల్లే తెలంగాణ ఏర్పడిందని తెలిపారు. రాష్ట్రం వచ్చి పది సంవత్సరాలు అయిన ఉద్యమ ఆకాంక్షలు నెరవేరలేదని ఆకాంక్షల సాధన కోసం కాంగ్రెస్ కు పట్టం కట్టారని ఆయన అన్నారు. రేవంత్ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రారంభించిందని ఇంకా చేయవలసింది చాలా వుంది అన్నారు. 25 లక్షల 50 వేల మంది రైతులకు రుణమాఫీ జరిగిందని, రైతులకు 24 గంటలు ఉచిత విద్యుత్తు, ఏటా ఎకరాకు రూ.12 వేల చొప్పున రైతు భరోసా, భూమిలేని రైతు కూలీలకు ఏటా రూ.12వేలు సహాయం తదితర అంశాలు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు చేస్తుందని, తొలి భారత ప్రధాని నెహ్రూ ప్రధానంగా నీటిపారుదల, విద్య, అంశాలపై దృష్టి పెట్టారని ఇందిరాగాంధీ రోటీ, కపడా ఔర్ మకాన్ నినాదంతో పేదరిక నిర్మూలనకు కృషి చేశారని అన్నారు. ప్రధాన మంత్రులు పీవీ నరసింహారావు మన్మోహన్ సింగ్ ఆధునిక అభివృద్ధి, టెలికామ్, సాఫ్ట్ వేర్ వంటి సాంకేతిక విప్లవాలపై దృష్టి సారించారని వారి కృషి వల్లనే భారత్ ప్రపంచంలో ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందని తెలిపారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే 60 వేలకు పైచిలుకు ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసిందని ఏడాదిలోనే రాష్ట్రానికి 25 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులను ఆకర్షించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చేసిన కృషి ఫలించిందని అన్నారు. ఇటీవల రాజీవ్ యువ వికాసం పేరుతో ఒక అద్భుత పథకం ఆవిష్కృతమైందని ఒకటి రెండు నెలల్లో నిరుద్యోగ యువతకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని నూతి శ్రీకాంత్ గౌడ్ పేర్కొన్నారు.

## ఘనంగా జనసమితి పార్టీ ఆవిర్భావ దినోత్సవం

**వేద న్యూస్, కోరుట్ల ప్రతినిధి :**



తెలంగాణ జన సమితి పార్టీ 7వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఇబ్రహీంపట్నం మండలం కేంద్రంలో ని కొత్త బస్టాండ్ లో తెలంగాణ జన సమితి పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి కంతి మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొనగా గ్రామ శాఖ పార్టీ అధ్యక్షులు ఏశాల గంగారెడ్డి జెండా ఆవిష్కరించారు. అనంతరం జనసమితి పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జీ కంతి మోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల సమస్యల పై పోరాటం లో తెలంగాణ జన సమితి పార్టీ ముందు ఉంటుందన్నారు. నిరంతరం ప్రజా సమస్యలపై, విద్యార్థి–నిరుద్యోగ సమస్యపై పోరాటం చేస్తున్న ఏకైక పార్టీ తెలంగాణ జన సమితి పార్టీ అని రైతుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తూ రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న పార్టీ తెలంగాణ జన సమితి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టి జె ఎస్ జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకుంట శంకర్, టిజెఎస్ ఇబ్రహీంపట్నం మండలం అధ్యక్షులు కంతి రమేష్, మాజీ ఎంపీటీసీ రాజారెడ్డి, నాయకులు కాట దశరథ్ రెడ్డి, కంతి లింగారెడ్డి కంతి ప్రశాంత్, గోవర్ధన్, ఒద్దే మోహన్,బద్దీ రాములు,జిల్లా రాజేందర్, నాగులపేట నరసయ్య, పెద్దరాజ్యం, గజ్జ రమేష్, గజ్జ శేఖర్, కంతి రాకేష్, కల్లెడ స్వామి, కంతి గంగాధర్, కచ్చకాయల వసంత్, పత్తి రెడ్డి శ్రీనివాస్, గట్టు మల్లయ్య, . సలీం, హన్మాండ్లు, గుమ్మడి నరసయ్య, గడసంద రవి, నాచుపల్లి తిరుపతి, కనక ముత్తయ్య, కనక పోషయ్య,గొర్రె శ్రీనివాస్,సుంకే రాజన్న,తిమ్మని బావయ్య,కనక రాజేశ్వర్,సున్నం పెద్ద ముత్తన్న, నాచుపల్లి తిరుపతి,కనక వెంకట్, తెలంగాణ జన సమితి యువ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతి క్లినిక్ సీజ్ చేసిన వైద్యాధికారి..!

**వేద న్యూస్, కోరుట్ల ప్రతినిధి :**



జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలోని జ్యోతి క్లినిక్ ను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ డి ఏం హెచ్ ఓ డాక్టర్ కె ప్రమోద్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎలాంటి అనుమతులు అర్హత కలిగిన వైద్యులు లేకుండా రోగులకు చికిత్స లు చేస్తున్నారని నిర్ధారించి వైద్య ఆరోగ్యశాఖ అధికారి క్లినిక్ ని సీజ్ చేశారు. అక్రమంగా క్లినిక్ నిర్వహిస్తున్నవారిని పోలీసులకు అప్పజెప్పడం జరిగిందని అన్నారు.జిల్లాలోని ప్రైవేట్ ఆసుపత్రులు ప్రభుత్వ గుర్తింపు లేకుండా ,అర్హత కలిగిన డాక్టర్లు లేకుండా చికిత్సలు అందిస్తున్న వాటిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని వైద్యధికారి ప్రమోద్ హెచ్చరించారు.ఈ తనిఖీలలో జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ ఆకుల శ్రీనివాస్, మండలవైద్యాధికారి డాక్టర్ ఎల్లాల అంజిత్ రెడ్డి,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హనుమకొండ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ కు వినతిపత్రం

**వేద న్యూస్, శాయంపేట:**



డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ హనుమకొండ కి ఐ ఎన్ టి యు సి మండల అధ్యక్షులు మారపెల్లి రాజేందర్ , బిఎస్ఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మొగ్గం సుమన్ వినతి పత్రం అందించారు. ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా కార్మికుల సమస్యల గురించి వారు అప్లై చేసుకున్న క్లెయిమ్స్ డిప్యూటీ కమీషనర్ ఆఫ్ లేబర్ కి తెలియజేయడం జరిగిందని వారు అన్నారు. నిర్మాణ కూలీలు, కార్మికులు వివిధ రకాల క్లెయిమ్స్ అప్లై చేసుకున్నప్పటికీ ఇప్పటివరకు క్లెయిమ్స్ కు సంబంధించిన ఫైల్ లు చాలావరకు నోడల్ ఆఫీసర్ దగ్గర పెండింగ్లో ఉన్నాయని తెలిపామని అన్నారు. కార్మికులు లేబర్ సర్కిల్స్ చుట్టూ తిరుగుతూ చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కష్టపడి పని చేస్తేనే పూట గడిచేటటువంటి కార్మికుల కుటుంబాలు లేబర్ ఆఫీసులో చుట్టూ తిరుగుతూ ఆర్థికంగా నష్టపోతూ చాలా ఇబ్బందులు పడుతున్నారని ఈ సందర్భంగా డీసీఎల్ కి తెలియజేశామని అన్నారు. పెండింగ్లో ఉన్న క్లెయిమ్స్ వెంటనే ఫార్వర్డ్ చేపించి అదేవిధంగా అప్రూవల్ అయినా క్లెయిమ్స్ వారి ఖాతాలో డబ్బులు పడేవిధంగా ప్రత్యేక చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేయడం జరిగిందని వారు తెలిపారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ హన్మకొండ సానుకూలంగా స్పందిస్తూ తప్పకుండా కార్మిక సమస్యలను తొందర్లోనే పరిష్కరిస్తామని సానుకూలంగా స్పందించారు అని వారు తెలిపారు.ఐ ఎన్ టి యు సి ,బిఎస్ఎస్ నాయకులు డిసిఎల్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## అఖిల భారతి పద్మశాలి సంఘం శాయంపేట మండల కమిటీ ఎన్నిక

**వేద న్యూస్ శాయంపేట:**



హనుమకొండ జిల్లా శాయంపేట మండల కేంద్రంలో గల చేనేత సహకార సంఘంలో అఖిలభారత పద్మశాలి సంఘం అనుబంధం తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం మండల కమిటీ సమావేశానికి జిల్లా ప్రధాన కార్యదర్శి దిడ్డిరమేష్ ,మండల అధ్యక్షుడు వంగర సాంబయ్య అధ్యక్షతన మండల కమిటీ నిర్వహించడం జరిగింది. పూర్తిస్థాయి ఎన్నిక, సభ్యత్వ నమోదు గ్రామ మండల మహిళా కమిటీలు పై చర్చ, యువజన సంఘం పూర్తి స్థాయి ఎన్నిక గురించి దిశా నిర్దేశం చేయడం జరిగింది. అఖిలభారత పద్మశాలి సంఘం మండల అధ్యక్షునిగా వంగర సాంబయ్య, ఉపాధ్యక్షుడుగా చిందంరవి, ముదిగొండ సంతోష్, ప్రధాన కార్యదర్శిగా సామల ధనుంజయ్, సహాయ కార్యదర్శి మోత్కూరి సత్యనారాయణ, కుసుమ చంద్రమౌళి, కొండా ముకుందం ,కార్యనిర్వాహణ కార్యదర్శి బాసని మల్లికార్జున్, కోశాధికారిగా దిడ్డిప్రభాకర్, ప్రచార కార్య దర్శిగా వలుప దాసు రాము ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శిగా పత్తి శ్రీను, జిల్లా ప్రచార కార్యదర్శి బాసని బాలకృష్ణ, మహిళ మండల అధ్యక్షురాలు బాసని శాంత, గ్రామ అధ్యక్షుడు బాసని ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రదాడి ఖండిస్తూ ఎన్టీపీసీలో స్వచ్ఛందంగా బంద్




**వేద న్యూస్,ఎన్టీపీసీ జ్యోతి నగర్:**

జమ్ము కాశ్మీర్‌లోని పహల్‌గావ్ ప్రాంతంలో హిందూ యాత్రికులపై జిహాదీ ఉగ్రవాదులు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ, మంగళవారం హిందూఐక్యవేదిక ఆధ్వర్యంలో ఎన్టీపీసీ పట్టణంలో స్వచ్ఛందంగా బంద్ పాటించారు.ఈ బంద్‌కు రాజకీయ పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా బంద్ లో పాల్గొన్నారు. పట్టణంలోని అన్ని వ్యాపార సంస్థలు, హోటళ్లు, షాపింగ్ మాల్స్ స్వచ్ఛందంగా బంద్‌కు సహకరించారు.ఈ సందర్భంగా హిందూ ఐక్యవేదిక వారు బంద్‌కు మద్దతు తెలిపిన ప్రతి ఒక్కరికి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఉగ్రవాద చర్యలను తీవ్రంగా ఖండిస్తూ, బాధిత యాత్రికుల కుటుంబాలకు సంఘీభావం తెలిపారు.ఇలాంటి దాడులను సహించేది లేదని, భవిష్యత్‌లో హిందూ సమాజం మీద దాడులకు తగిన ప్రతిస్పందన ఉంటుందన్న సందేశాన్ని ఈ బంద్ ద్వారా ప్రజలు పంపినట్లు విశ్లేషకులు అభిప్రాయపడ్డారు.

## మార్చరీలో కొత్త ఫ్రీజ్ బాక్స్ లు ఏర్పాటు చేయండి



**వేద న్యూస్, వరంగల్ టౌన్:**

చాలా కాలము నుండి ఎంజీఎం మార్చురిలో ఫ్రీజ్ బాక్స్ లు పని చేయటం లేదని తెలంగాణ నేత్ర అవయవ శరీర దాతల అసోసియేషన్ ప్రతినిధులు ఎంజీఎం సూపరిండెంట్ డాక్టర్ సాయికుమార్, ఆర్ఎంవో లను కలిసి వినతి పత్రంఅందజేశారు. ఫ్రిడ్జ్ లు పని చేయకపోవడం వల్ల నేత్రదానంకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. పదేపదే రిపేర్లు చేయించే బదులు కొత్తవి ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఉపేందర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు కోన్ రెడ్డి మల్లారెడ్డి, ప్రధాన ప్రధాన కార్యదర్శి ఆడెపు రాజేంద్ర ప్రసాద్,సీనియర్ సిటిజెన్అసోసియేషన్ హనమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి యుగేందర్,పాల్గొన్నారు.

## ముందస్తు అరెస్టు



**వేద న్యూస్,మిర్యాలగూడ ప్రతినిధి :**

బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య బీసీ విద్యార్థుల పెండింగ్ ఫీజు బకాయిలు 4,000 కోట్ల రూపాయలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ కలెక్టర్ కార్యాలయం ముట్టడి కి పిలుపునివ్వడం జరిగింది. ఈ క్రమంలో మిర్యాలగూడలో బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ ని మంగళవారం ఆయన నివాసంలో మిర్యాలగూడ టూ టౌన్ పోలీసులు అదుపులోకి తీసుకొన్నారు. తిరుమలగిరి అశోక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఇంజనీరింగ్,ఫార్మసీ, మెడిసిన్,డిగ్రీ,పీజీ కోర్సులు చదివే విద్యార్థులకు ప్రభుత్వం ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ విడుదల చేయకపోవడంతో కళాశాల యాజమాన్యాలు విద్యార్థుల సర్టిఫికెట్స్ ఇవ్వడం లేదని అన్నారు.బడుగు బలహీన వర్గాల పేద విద్యార్థులు ప్రభుత్వం పై ఆధారపడి చదువుతున్న సందర్భంలో నేటికీ ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్నందుకు నిరసనగా నేడు బిసి సంఘాల ఆధ్వర్యంలో కలెక్టరేట్ల ముట్టడికి వెళ్లకుండా పోలీసులతో అణచివేత కుట్రకు ప్రభుత్వం పూనుకోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు జరుగుతున్నటువంటి అన్యాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి విద్యార్థుల సమస్యను పరిష్కరించే దిశగా ప్రభుత్వం అడుగులేయాలని ఆయన అన్నారు.

# నాయి బ్రాహ్మణ సేవా సంఘం ప్రమాణ స్వీకారం

**వేద న్యూస్,మిర్యాలగూడ ప్రతినిధి :**

మిర్యాలగూడ పట్టణ నాయి బ్రాహ్మణ సేవా సంఘం నూతన కార్యవర్గం ప్రమాణస్వీకార మహోత్సవాన్ని మిర్యాలగూడ పట్టణంలోని సుందనగర్ ఆఫీసులో అంగరంగ వైభవంగా మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నాయి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆలగడప గిరిధర్ నాయి,నలగొండ జిల్లా నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు నేలపట్ల రమేష్ లు పాల్గొన్నారు. నూతన అధ్యక్షుడిగా రెండోసారి ఎన్నుకోబడిన రాయించు నరసింహ,కార్యదర్శి మేడిపల్లి సైదులు,కోశాధికారి రాచమల్ల వెంకన్న లను శాలువాలతో సన్మానించి,నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నాయి బ్రాహ్మణ సేవా సంఘం నూతన కమిటీ ప్రమాణస్వీకారం మహోత్సవానికి మమ్మల్ని ఆహ్వానించినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక అభినందనలు తెలిపారు. నాయి బ్రాహ్మణులు ఐక్యంగా ఉంటే సాధించలేనిది ఏది ఉండదని ఐక్యమతమే మహాబలమన్నారు. ఏదైనా సంఘంలో సమస్యలు ఉన్న తమకు తెలియజేసినట్లయితే తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు. వాట్సప్ గ్రూపులలో మెసేజ్ ల ద్వారా సంఘం విషయాలు తెలిప కూడదని,నేరుగా సంఘం ఆఫీస్ కి వచ్చి సంఘం అభివృద్ధి, సంబంధిత విషయాలను వివరించాలన్నారు. ప్రతి ఒక్కరూ ఈగోలకు పోకుండా సంఘం అభివృద్ధికి ప్రతి ఒక్క నాయి బ్రాహ్మణుడు సహాయ సహకారాలు అందించా లన్నారు. మన సంఘంను కాపాడుకునే బాధ్యత మన మీదే ఉందని మరోసారి గుర్తు చేశారు. అదేవిధంగా బిల్డింగ్ కమిటీ వారు,నూతనంగా ఎన్నుకోబడ్డ సంఘ సభ్యులు అందరు కలసి తమ యొక్క సంఘ భవనం పూర్తి చేసే అంతవరకు అందరూ సమన్వయంతో ముందుకు నడిచి సంఘం యొక్క బిల్డింగ్ ని నిర్మించాలని కోరారు. నూతన బిల్లింగ్ కమిటీ అందరి సహకారంతో బిల్డింగ్ ని నిర్మించి అన్ని విధాల సౌకర్యాలతో నాయి బ్రాహ్మణుల ఐక్యత చాటి చెప్పే విధంగా భవన నిర్మాణం జరుగుతుందన్నారు. నాయి బ్రాహ్మణ సేవా సంఘ సభ్యులు అందరూ నూతన కార్యవర్గం ఎన్నుకోబడ్డ వారి సూచనల మేరకు ప్రతి ఒక్కరు కట్టుబడి ఉండాలన్నారు. అనంతరం నూతన కమిటీ కార్యవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించి, నూతన కార్యవర్గమునకు శు భాకాంక్షలు తెలియజేశారు.




ఈ కార్యక్రమంలోజిల్లా నాయకులు కృష్ణ మూర్తి,మాజీ గౌరవ అధ్యక్షులు కేతేపల్లి యాదగిరిజంపాల సత్యనారాయణ,గౌరవ అధ్యక్షులు హనుమంతు,గోలి యాదగిరి,నాగబెల్లి యాదగిరి, జజాల శ్రీను తదితర నాయి బ్రాహ్మణ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# దేశ భద్రత కోసం స్పైవేర్ ఉపయోగిస్తే తప్పేంటి?

**వేద న్యూస్, డెస్క్:**

నిఘా, గూఢచర్యం.. ఈనాటివి కావు. రాజుల కాలం నుంచే ఇవి ఉన్నాయి. శత్రు దేశ పన్నాగాలను ముందే పసిగట్టడం, ఎత్తుకు పైఎత్తు వేస్తూ తమ దేశాన్ని రక్షించుకోవడం కోసం ప్రతి రాజు, పాలకుడు ఈ గూఢచర్య వ్యవస్థను ఉపయోగించుకున్నారు. అది నేటి ఆధునిక ప్రపంచంలోనూ కొనసాగుతోంది. అలాంటి వ్యవస్థ లేకపోతే అన్ని దిక్కులా శత్రు దేశాలను పెట్టుకున్న ఇజ్రాయిల్ వంటి చిన్న దేశాలు మనుగడ సాగించలేవు. ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన నిఘా వ్యవస్థ కలిగిన దేశంగా ఇజ్రాయిల్ అవతరించడానికి బహుశా ఇది కూడా ఒక కారణం కావొచ్చు. ఈ ఉపోద్ఘాతం అంతా ఎందుకు అంటే.. భారతదేశంలో వివాదాస్పదమైన 'పెగాసస్' స్పైవేర్ (నిఘా సాఫ్ట్‌వేర్) తయారు చేసింది కూడా ఈ దేశమే. నిఘా సంస్థలకు బలమైన ఆయుధంగా మారిన ఈ స్పైవేర్‌ను కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ తన రాజకీయ ప్రత్యర్థులు, జర్నలిస్టులు, యాక్టివిస్టులపై ప్రయోగిస్తుంది అంటూ నాలుగేళ్ల క్రితం దేశంలో నానా రచ్చ జరిగింది. కొందరు దీనిపై సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టును సైతం ఆశ్రయించగా.. అది ఇప్పుడు తాజాగా మరోసారి తెరపైకి వచ్చింది. ఈసారి స్పైవేర్ వినియోగాన్ని సమర్థిస్తూ సుప్రీంకోర్టు వ్యాఖ్యానించడం చర్చనీయాంశంగా మారింది.

పెగాసస్ అనేది అత్యంత ఆధునిక, శక్తివంతమైన నిఘా సాఫ్ట్‌వేర్. దీని ద్వారా దేశ వ్యతిరేక శక్తుల కమ్యూనికేషన్ ఏ రూపంలో ఉన్నా సరే ట్రాక్ చేయవచ్చు. తద్వారా వారి కుట్రలు, పన్నాగాలను ముందుగానే పసిగట్టి జాగ్రత్తలు చేపట్టవచ్చు. అయితే ఈ పెగాసస్ అస్త్రాన్ని బీజేపీ తన రాజకీయ ప్రత్యర్థులైన కాంగ్రెస్ సహా వివిధ విపక్ష పార్టీలపై ప్రయోగిస్తుందని, ఆ జాబితాలో జర్నలిస్టులు, సోషల్ యాక్టివిస్టులతో పాటు మరికొందరు ప్రముఖులు కూడా ఉన్నారని పేర్కొంటూ 2021లో ఒక అంతర్జాతీయ పత్రిక కథనం ప్రచురించింది. దీంతో దేశమంతటా ప్రతిపక్ష రాజకీయ పార్టీలు, కొన్ని మీడియా సంస్థలు గగ్గోలు పెట్టాయి. తమ వ్యక్తిగత గోప్యతకు భంగం వాటిల్లేలా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందని, ఇది రాజ్యాంగ విరుద్ధమని పేర్కొంటూ ఆందోళనలు జరిగాయి. కొందరు ఈ విషయాన్ని సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు దృష్టికి తీసుకొస్తూ పిటిషన్లు దాఖలు చేశారు. ఆ కేసు నాలుగేళ్లుగా కొనసాగుతూ తాజాగా మంగళవారం విచారణకు వచ్చింది. జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎన్. కోటీశ్వర్ సింగ్‌తోకూడిన ధర్మాసనం అన్ని పిటిషన్లపై విచారణ జరిపింది. ఈ సందర్భంగా జస్టిస్ సూర్యకాంత్ కీలక వ్యాఖ్యలు చేశారు.

**– దేశద్రోహులపై స్పైవేర్ ప్రయోగిస్తే తప్పేంటి?**

కేసు గత విచారణలో భాగంగా పెగాసస్ స్పైవేర్ వినియోగం, దుర్వినియోగంపై సాంకేతిక నిపుణుల బృందాన్ని ఏర్పాటు చేసి దర్యాప్తు నివేదికను అందజేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. 2022 ఆగస్టులో నిపుణుల బృందం ఈ అంశంపై సమగ్రంగా అధ్యయనం చేసి నివేదికను సుప్రీంకోర్టుకు సమర్పించింది. అయితే కేంద్ర ప్రభుత్వం ఇప్పటికీ ఆ నివేదికను బహిర్గతం చేయడం లేదని ఆరోపిస్తూ పిటిషనర్ తరఫు న్యాయవాదులు ధర్మాసనం దృష్టికి తీసుకొస్తూ.. వెంటనే ఆ నివేదికను బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జస్టిస్ సూర్యకాంత్ జోక్యం చేసుకుంటూ.. "దేశ భద్రత కోసం స్పైవేర్ వినియోగిస్తే తప్పేంటి?"



అని ప్రశ్నించారు. దేశ వ్యతిరేక శక్తులపై ఈ నిఘా సాఫ్ట్‌వేర్ ప్రయోగిస్తే ఎలాంటి తప్పులేదని, అయితే దాన్ని ఎవరిపై ప్రయోగిస్తున్నారన్నదే ఇక్కడ ప్రశ్న అని అన్నారు. దేశ భద్రత విషయంలో ఏమాత్రం రాజీపడకూడదని కూడా ఆయనన్నారు. ఉగ్రవాదులు గోప్యత హక్కును కోరలేరని, అయితే సామాన్య పౌరుల గోప్యతకు భంగం వాటిల్లితే తాము దర్యాప్తు జరిపిస్తామని పేర్కొన్నారు.

పహల్‌గాం ఉగ్రదాడి ఘటనను ధర్మాసనం పరోక్షంగా ప్రస్తావించింది. ప్రస్తుతం దేశం ఎలాంటి పరిస్థితుల్లో ఉందో గమనిస్తూ.. మనం అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని సుప్రీంకోర్టు వెల్లడించింది. దేశ భద్రత, సార్వభౌమత్వానికి సంబంధించిన నివేదిక, సమాచారాన్ని బహిర్గతం చేయడం సరికాదని ఘాటుగా స్పందించింది. ఎట్టిపరిస్థితుల్లో ఈ నివేదిక ప్రజా సమూహంలో చర్చించుకునే పబ్లిక్ డాక్యుమెంట్‌గా మారకూడదని అభిప్రాయపడింది.

**– పెగాసస్ స్పైవేర్ అంటే ఏమిటి?**

పెగాసస్ అనేది ఇజ్రాయిల్ దేశానికి చెందిన గ్రూప్ రూపొందించిన అత్యంత అధునాతన స్పైవేర్. ఇది స్మార్ట్‌ఫోన్‌లలోకి చొరబడి కాల్స్, మెసేజ్‌లు, ఈ-మెయిళ్లు, ఫొటోలు, లొకేషన్ డేటాను సేకరించగలదు. ఇది "జీరో-క్లిక్" దాడులను నిర్వహించగలదు. అంటే యూజర్ ఎటువంటి లింక్‌ను క్లిక్ చేయకుండానే ఫోన్ హ్యాక్ అవుతుంది. ఈ సాఫ్ట్‌వేర్ ఉగ్రవాదాన్ని ఎదుర్కోడానికి, దేశ వ్యతిరేక కుట్రలను ముందే పసిగట్టడానికి మాత్రమే తాము ప్రభుత్వాలకు అందజేస్తున్నామని గ్రూపు తెలియజేసింది. మొత్తమ్మీద భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రసాదించిన వ్యక్తిగత గోప్యత హక్కును ఈ స్పైవేర్ ఉల్లంఘిస్తుంది అనేది పిటిషనర్ల వాదన కాగా.. దేశంలో విధ్వంసాలు సృష్టిస్తూ, మారణహోమాలు తలపెట్టిన ఉగ్రమూకకు ఈ గోప్యత హక్కు ఎక్కడిది అని ప్రభుత్వం వాదిస్తోంది. సుప్రీంకోర్టు సైతం కేంద్ర ప్రభుత్వ వాదనను సమర్థిస్తూ ఉగ్రవాదులకు గోప్యత హక్కు లేనే లేదని తెగేసి చెప్పింది. అయితే దీన్ని ఎక్కడైనా దుర్వినియోగం చేస్తే తాము దర్యాప్తు జరిపించి తగిన చర్యలు తీసుకుంటామని పిటిషనర్లకు భరోసా ఇచ్చింది.

# భార్య, కొడుకును తుపాకీతో కాల్చి టెక్ వ్యవస్థాపకుడి ఆత్మహత్య..

**వేద న్యూస్, డెస్క్:**

అతనో రోబోటిక్స్ కంపెనీ వ్యవస్థాపకుడు. అమెరికాలో మైక్రోసాఫ్ట్ కంపెనీలో కూడా పని చేశాడు. ఆర్థికంగా బాగా స్థిరపడిన ఆ వ్యక్తికి.. ఏ సమస్య వచ్చిపడిందో ఏమో గానీ.. ఉన్నట్టుండి తన భార్య, కొడుకును కాల్చి.. తానూ ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ విషాద ఘటనకు సంబంధించిన వివరాల్లోకి వెళితే.. అమెరికా వాషింగ్టన్‌లోని న్యూకాజిల్‌లో ఏప్రిల్ 24న ఈ ఘటన చోటు చేసుకుంది. కర్నాటక మండ్య జిల్లా కేఆర్‌పేట్ తాలూకాకు చెందిన హర్షవర్ధన్ (57) అనే టెక్ వ్యవస్థాపకుడికి భార్య శ్వేత పాణ్యం (44), ఇద్దరు కుమారులు ఉన్నారు. ఏం జరిగిందో ఏమో తెలీదు గానీ.. ఇంట్లో ఉన్న హర్షవర్ధన్.. ఉన్నట్టుండి తన భార్య, 14 ఏళ్ల తన కుమారుడిని కాల్చి చంపేశాడు.

ఆ తర్వాత తానూ కాల్చుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. అయితే ఆ సమయంలో హర్షవర్ధన్ రెండో కొడుకు ఇంట్లో లేకపోవడంతో ప్రాణాలతో బయటపడ్డాడు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు పరిశీలించారు. హర్షవర్ధన్ ఇలా చేయడానికి గల కారణాలు తెలియాల్సి ఉందని పోలీసులు పేర్కొన్నారు. దర్యాప్తు అనంతరం పూర్తి వివరాలు తెలుస్తాయని చెబుతున్నారు. కాగా, హర్షవర్ధన్ 2017లో అమెరికా నుంచి వచ్చి మైసూర్‌లో హోలోవరల్డ్ పేరుతో రోబొటిక్స్ కంపెనీని స్థాపించినట్లు తెలిసింది.



ఈ కంపెనీకి హర్షవర్ధన్ సీఈవో కాగా, అతడి భార్య సహ వ వస్థాపకురాలుగా ఉండేవారు. అయితే కోవిడ్ కారణంగా 2022లో ఆ కంపెనీ మూతపడింది. దీంతో హర్షవర్ధన్ మళ్లీ కుటుంబంతో పాటూ అమెరికాకు వెళ్లినట్లు పోలీసు విచారణలో తెలిసింది. కంపెనీ స్థాపించిన సమయంలో దేశ సరిహద్దు భద్రత కోసం రోబోలను ఉపయోగించడంపై ప్రధాని నరేంద్ర మోదీని హర్షవర్ధన్ కలిసినట్లు తెలుస్తోంది. రోబోటిక్స్‌లో నిపుణుడైన హర్షవర్ధన్.. అమెరికాలో మైక్రోసాఫ్ట్లో కూడా పని చేసినట్లు తెలిసింది. కాగా, ప్రస్తుతం హర్షవర్ధన్ కుటుంబం ఆత్మహత్య ఘటనతో ఆయన సొంత గ్రామంలో విషాద చాయలు అలుముకున్నాయి.

## మేధో సంపత్తితోనే ఆర్థిక ప్రగతి

మేధో సంపత్తి హక్కులు (ఐపిఆర్) అనేది ఆవిష్కరణలు, సాహిత్యం, కళాత్మక రచనలు, వాణిజ్యంలో ఉపయోగించే చిహ్నాలు వంటి సృష్టిని రక్షించే చట్టపరమైన హక్కులు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ఆవిష్కరణ- ఆధారిత వృద్ధివైపు మారుతున్నందున మేధో సంపత్తి హక్కులు గత కొన్ని దశాబ్దాలుగా గణనీయమైన దృష్టిని ఆకర్షించాయి. ఈ హక్కులు ఆవిష్కర్తలు తమ పనిని ఎలా ఉపయోగించాలో నియంత్రించడానికి ప్రయోజనం పొందడానికి సహాయం చేస్తాయి. ఈ హక్కుల ప్రధాన రకాల్లో పేటెంట్లు, కాపీరైట్‌లు, ట్రేడ్‌మార్క్‌లు, వాణిజ్య రహస్యాలు, పారిశ్రామిక డిజైన్‌లు, భౌగోళిక సూచనలు ఉన్నాయి. ఈ హక్కులు సృష్టికర్తలకు ఒక నిర్దిష్ట కాలానికి వారి సృష్టిపై ప్రత్యేక నియంత్రణను ఇస్తాయి. ప్రపంచ మేధో సంపత్తి దినోత్సవాన్ని ఏటా ఏప్రిల్ 26న 'పేటెంట్లు, కాపీరైట్, ట్రేడ్‌మార్క్‌లు, డిజైన్‌లు రోజువారీ జీవితంపై ఎలా ప్రభావం చూపుతాయో అవగాహన పెంచడానికి జరుపుకుంటారు. 2000లో ప్రపంచ మేధో సంపత్తి సంస్థ (డబ్లుఐపిఒ) ఏప్రిల్ 26ని ప్రపంచ మేధో సంపత్తి దినోత్సవంగా ఎంపిక చేసింది. ఈ 2025 సంవత్సర వేడుక మేధో సంపత్తి, సంగీతంపై దృష్టిపెడుతుంది. సంగీత పరిశ్రమలో హక్కులు, ఆవిష్కరణ విధానాలు సృష్టికర్తలు, వ్యవస్థాపకులు సంగీత పరిశ్రమకు తాజా ఆలోచనలను తీసుకురావడానికి, పాటల రచయితలు, స్వరకర్తలు, ప్రదర్శకుల పనిని రక్షించడానికి ఎలా శక్తినిస్తాయో అన్వేషించడం లక్ష్యంగా ఉన్నాయి. మేధో సంపత్తి వ్యక్తులు, వ్యాపారాలు సమాజానికి చట్టపరమైన రక్షణ, పోటీప్రయోజనం, ఆదాయ అవకాశాలు, పెట్టుబడులను ఆకర్షించడం, ఆవిష్కరణ, సృజనాత్మకతను ప్రోత్సహించడం, ఆర్థిక వృద్ధి, ప్రపంచ గుర్తింపు, విస్తరణ, వ్యక్తిగత గుర్తింపు మొదలైన అనేక ప్రయోజనాలను అందిస్తుంది. అంతర్జాతీయ మేధో సంపత్తి సూచికలో, యునైటెడ్ స్టేట్స్ 95.48% స్కోరుతో సూచికలో ముందుంది, తరువాత యునైటెడ్ కింగ్‌డమ్, ఫ్రాన్స్ ఉన్నాయి. అభివృద్ధి చెందిన దేశాలు వాటి ఆర్థిక, విద్య, సాంకేతిక ప్రయోజనాలతో ముడిపడి ఉన్న కొన్ని ముఖ్యకారణాల వల్ల ఎక్కువ మేధో సంపత్తి హక్కులను పొందడంలో ఆధిపత్యం చెలాయిస్తున్నాయి. వారి సంపత్తి హక్కుల (ఐపి) ఆధిపత్యాన్ని కొనసాగించడానికి ప్రపంచ మేధో సంపత్తి హక్కుల సంస్థ, ప్రపంచ వాణిజ్య సంస్థ వాణిజ్య మేధోసంపత్తి హక్కులు (టిఆర్ఐపిఎస్) ఒప్పందం ద్వారా ప్రపంచ మేధో సంపత్తి నియమాలపై విధాన ప్రభావంతోపాటు బలమైన పరిశోధన, అభివృద్ధి (ఆర్అండ్‌డి) పెట్టుబడి, అధునాతన విద్య, ఆవిష్కరణ వ్యవస్థలు, బలమైన చట్టపరమైన %ఒ% మేధోసంపత్తి మౌలిక సదుపాయాలు, జ్ఞాన-ఆధారిత ఆర్థిక వ్యవస్థ, వనరులు ప్రపంచ వ్యాపార వ్యూహం ఉన్నాయి. భారతదేశం పనితీరును చూసినప్పుడు, భారతదేశం 38.64% స్కోరుతో 42వ స్థానంలో స్థిరంగా ఉంది. ఇది స్థిరమైన మేధో సంపత్తి చట్రాన్ని సూచిస్తుంది. 64,480 దరఖాస్తులతో భారతదేశం పేటెంట్ దాఖలులో ప్రపంచవ్యాప్తంగా 6వ స్థానంలో ఉంది. ట్రేడ్‌మార్క్ దాఖలులో భారతదేశం ప్రపంచవ్యాప్తంగా 4వ స్థానంలో ఉంది. గత సంవత్సరంతో పోలిస్తే 6.1% పెరుగుదల. ఇది భారతదేశం బ్రాండ్‌పై పెరుగుతున్న ప్రాధాన్యతను సూచిస్తోంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో, భారత పేటెంట్ కార్యాలయం 1 లక్షకు పైగా పేటెంట్లను మంజూరు చేసింది. ఇది మునుపటి సంవత్సరం కంటే గణనీయమైన పెరుగుదల. ఇప్పటికీ భారతదేశంలో మేధో సంపత్తి హక్కులు చారిత్రాత్మకంగా ఆర్థిక, చట్టపరమైన, విద్య, సాంస్కృతిక కారణాల వల్ల అభివృద్ధి చెందిన దేశాల కంటే వెనుకబడి ఉన్నాయి. భారతదేశం తన స్థూల దేశీయోత్పత్తిలో సాపేక్షంగా తక్కువ శాతాన్ని పరిశోధన, అభివృద్ధిలో 0.7% పెట్టుబడిపెడుతుంది. ఇది అభివృద్ధి చెందిన దేశాలలో దాదాపు 2-3%. భారతదేశంలో అగ్రశ్రేణి సంస్థలు (ఐఐటిలు, ఐఐఎస్‌సి వంటివి) ఉన్నప్పటికీ, ఆవిష్కరణ మేధోసంపత్తి హక్కుల అవగాహన కోసం మొత్తం పర్యావరణ వ్యవస్థ అసమానంగా ఉంది. భారతదేశంలో మేధో సంపత్తి హక్కుల దాఖలు అమలు ప్రక్రియ సంక్లిష్టంగా, తక్కువ వనరులతో కూడుకున్నది. పేటెంట్ ఆమోదాల కోసం ఎక్కువసేపు వేచిఉండటం బలహీనమైన అమలు మేధో సంపత్తి హక్కుల దాఖలు చేయడానికి ప్రేరణను తగ్గిస్తుంది. మేధో సంపత్తి హక్కుల నమోదు ముఖ్యంగా పేటెంట్లు అంతర్జాతీయ దాఖలు ఖరీదైనది. విద్యార్థులు, నిపుణులలో కూడా మేధో సంపత్తి హక్కుల విలువ గురించి అవగాహన లేకపోవడం ఒక లోపమే. భారతదేశ ఆర్థిక వ్యవస్థ హైటెక్ ఉత్పత్తి ఆవిష్కరణల కంటే సేవల ద్వారా (ఐటి, అవుట్‌సోర్సింగ్ కన్సల్టింగ్ వంటివి) ఎక్కువగా నడపబడుతోంది. భారతదేశం దాని మేధో సంపత్తి విధానాలపై అంతర్జాతీయంగా, ముఖ్యంగా అమెరికా వంటి దేశాల నుండి విమర్శలను ఎదుర్కొంది. దేశంలో మేధోసంపత్తి పర్యావరణ వ్యవస్థను పెంపొందించడానికి, భారత ప్రభుత్వం 2016లో అన్ని మేధో సంపత్తి హక్కులను ఒకే దార్శనిక పత్రంలోకి చేర్చి, మేధోసంపత్తి హక్కుల చట్టాల అమలు, పర్యవేక్షణ సమీక్ష కోసం ఒక సంస్థాగత యంత్రాంగాన్ని ఏర్పాటు చేసింది. స్టార్టప్‌లు తమ పేటెంట్, డిజైన్ లేదా ట్రేడ్‌మార్క్ అప్లికేషన్‌లను దాఖలు చేయడానికి, ప్రాసెస్ చేయడానికి 2016లో స్టార్టప్‌ల మేధో సంపత్తి రక్షణ పథకం (ఎస్ఐపిపి) వంటి కొన్ని కీలక చర్యలు ప్రారంభించబడ్డాయి. నేషనల్ లా యూనివర్సిటీలు, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వంటి ప్రతిష్ఠాత్మక సంస్థలు సహా 38 విశ్వవిద్యాలయాలలో మేధో సంపత్తి హక్కుల అధ్యయనం, విద్య, పరిశోధన, అవగాహనను ప్రోత్సహించడానికి డిపార్ట్‌మెంట్ ఫర్ ప్రమోషన్ ఆఫ్ ఇండస్ట్రీ అండ్ ఇంటర్నల్ ట్రేడ్ (డిపిఐఐటి) ఉన్నత విద్యా సంస్థలలో ఐపిఆర్ చైర్ ప్రొఫెసర్‌లను నియమించింది. మేధోసంపత్తి హక్కుల రిజిస్ట్రేషన్/గ్రాంట్ ప్రక్రియలపై వినియోగదారులకు తక్షణ మద్దతు మార్గదర్శకత్వం అందించడానికి మేధోసంపత్తి హక్కుల సారథి చాట్‌బాట్ రూపొందించబడింది. భారతదేశంలో ప్రభావవంతమైన మేధో సంపత్తి హక్కుల అమలును గుర్తించడానికి ప్రోత్సహించడానికి 13 విభాగాలలో జాతీయ మేధో సంపత్తి అవార్డులను ఏటా ప్రదానం చేస్తారు. పేటెంట్ సముపార్జనను సులభతరం చేయడానికి పేటెంట్స్ (సవరణ) నియమాలు, 2024 ను నోటిఫై చేశారు. మేధో సంపత్తి హక్కుల పర్యావరణ వ్యవస్థను మెరుగుపరచడానికి, స్టార్టప్‌లు తమ ఐపీని రక్షించుకోవడానికి ప్రోత్సహించడానికి ఫీజు రాయితీలు ఇవ్వబడ్డాయి.

వేద న్యూస్

బుధవారం ఏప్రిల్ 30, 2025

## నేడు భూభారతి అవగాహన సదస్సు

**వేద న్యూస్,నెక్కొండ :**



నెక్కొండ రైతు వేదికగా నేడు(బుధవారం) జరగనున్న భూభారతి అవగాహన సదస్సుకు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమనికి నిరుపేదల ఆశా జ్యోతి పేదల పెన్నిధి గౌరవ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, జిల్లా కలెక్టర్, అధికారులు,ప్రజా ప్రతినిధులు హాజరవుతున్నారు కావున యూత్ కాంగ్రెస్ నాయకులు, వివిధ గ్రామాల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ భూభారతి అవగాహన సదస్సు విజయవంతం చేయాలని గొల్లపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాదారపు మహేందర్ కోరారు.

## మే 11న పరిచయ వేదిక

**వేద న్యూస్, రంగారెడ్డి ప్రతినిధి :**

గత 25 సంవత్సరాలుగా శ్రీ పద్మావతి శ్రీనివాస వివాహ సమాచార సంస్థ నిర్వహిస్తూ ఎంతో మందికి వివాహాలు కుదర్చడం జరిగిందని ఆ నేపథ్యంలోనే వచ్చే నెల 11వ తేదీన శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం హిల్ కాలనీ గురుద్వారా పక్కన వనస్థలిపురంలో సమాచార వార్షిక వేదిక ఏర్పాటు చేయడం జరిగిందని శ్రీ పద్మావతి శ్రీనివాస వివాహ సమాచార సంస్థ వ్యవస్థాపకులు ప్రభల విశ్వనాథం తెలిపారు. మంగళవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. రిజిస్ట్రేషన్ తేదీని ఏప్రిల్ 30కి నిర్ణయించిన, ఇప్పటివరకు రిజిస్ట్రేషన్ చేసుకోలేని వారు వేదిక వద్ద మే 11వ తేదీన కూడా పేర్లు నమోదు చేసుకోవచ్చని నిర్ణయించడం జరిగిందన్నారు. వివరాలకు 9848751577, 8019566579 నెంబర్లలో సంప్రదించవచ్చునని విశ్వనాథం తెలిపారు.



## ఉపాధి హామీ పనులను పరిశీలించిన అదనపు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి

**వేద న్యూస్, కమలాపూర్ :**

హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం వంగపల్లి గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద ఉపాధి హామీ కూలీలతో నిర్మించుతున్న చేపల చెరువును కమలాపూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి గుండె బాబుతో కలిసి అదనపు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీనివాస్ రావు పరిశీలించారు. పరిశీలన అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద 200 మంది కూలీలకు పని కల్పించాలని, వేసవికాలం దృష్ట్యా ఉష్ణోగ్రతలు పెరుగుతుండటం కూలీలకు కాస్త ఇబ్బందిగా మారే అవకాశం ఉన్నందున పనిని ఉదయం 6 గంటలకే ప్రారంభించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని, కూలీలందరికీ దినసరి వేతనం 307 రూపాయలు పడేవిధంగా కొలతల ప్రకారం మార్కింగ్ ఇచ్చి వారి చేత పని చేయించాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఉపాధి హామీ పథకం కింద ఎన్ని రకాల పనులు అయితే ఉన్నాయో అన్ని రకాల పనులను చేయించాలని కూలీలకు ఉపాధి కల్పించాలని, ఉపాధి హామీ పథకంలో భాగంగా ప్రతి ఇంటికి వ్యక్తిగత మరుగుదొడ్డి ఉండే విధంగా చూసుకోవాలని, ప్రభుత్వ భవనాల్లో వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణం చేపట్టాలని అలాగే ప్రభుత్వం ఏర్పాటు చేసినటువంటి బోరు బావి దగ్గరలో రీఛార్జ్ స్ట్రక్చర్ ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా అదనపు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి గ్రామ పంచాయతీ కార్యదర్శులకు సూచనలు చేయడం జరిగింది.



## అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

**వేద న్యూస్, మోతే :**

అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని కోరుతూ సిపిఎం పార్టీ మోతే మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం మోతే మండల కేంద్రానికి భూ భారతి అవగాహన సదస్సుకు హాజరైన జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను అర్హులైన పేదలందరికీ ఇవ్వాలన్నారు. అర్హత లేని వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయవద్దన్నారు. అధికార పార్టీ నాయకులు ఇళ్లలో కూర్చొని లిస్టులు రాసుకొని అర్హత లేనివారికి ఇండ్లు మంజూరు చేస్తున్నారని అన్నారు. అర్హత లేని వారికి ఇల్లరు మంజూరు చేయవద్దన్నారు. గ్రామ సభల ద్వారా లబ్ధిదారుల ఎంపిక జరగాలన్నారు. అధికార పార్టీ వారికి ఇండ్లను మంజూరు చేస్తున్నారని విమర్శించారు. ఇటీవల మోతే మండలంలో అర్హత లేని వారికి ఇండ్లను మంజూరు చేశారని ప్రభుత్వం తక్షణమే రీ సర్వే చేసి అర్హత లేని వారిని తొలగించి అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ములుకూరి గోపాల్ రెడ్డి, మండల కమిటీ సభ్యులు నాగం మల్లయ్య, దోస పాటి శ్రీనివాస్, జంపాల స్వరాజ్యం, వెలుగు మధు, పద్మ పాల్గొన్నారు.

GRAPHICS
ADVERTISEMENTS
ALL NEWS PAPER ADVERTISEMENTS
SMALL PAPER WORKS
MAGAZINES
SOCIAL MEDIA GREETINGS
BROUCHERS
MEDIA WORKS

# ‘ఆపరేషన్ కగార్’ను నిలిపివేయండి

- మావోయిస్టులతో శాంతి చర్చలు జరపండి
- కేంద్రానికి మంత్రి ధనసరి సీతక్క డిమాండ్
- శాంతి చర్చల కోసం కేంద్రంపై ఒత్తిడి తెస్తాం
- 2న సదస్సు నిర్వహిస్తాం: వామపక్ష పార్టీలు

**వేద న్యూస్, వరంగల్ జిల్లా**




కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ‘ఆపరేషన్ కగార్’ను వెంటనే నిలిపివేయాలని మంత్రి ధనసరి సీతక్క డిమాండ్ చేశారు. తెలంగాణ- ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లోని కర్రెగుట్టల్లో నెలకొన్న ఉద్రిక్త వాతావరణాన్ని నిలువరించేలా చొరవ చూపాలని కోరారు. భారత్ బచావో ప్రతినిధులు డాక్టర్ ఎమ్ఎఫ్ గోపీనాథ్, గాదె ఇన్నయ్య, జంజర్ల రమేషబాబు మంగళవారం ప్రజాభవన్‌లో మంత్రి సీతక్కను కలిశారు. వేల సంఖ్యలో కేంద్ర భద్రతా బలగాలు కర్రెగుట్టల్లో సంచరిస్తుండడంతో ఆదివాసీలు భయాందోళనలకు లోనవుతున్నారని, మావోయిస్టులతో కేంద్ర ప్రభుత్వం శాంతి చర్చలు జరిపేలా చూడాలని సీతక్కకు విన్నవించారు. దీనిపై మంత్రి సీతక్క సానుకూలంగా స్పందించారు. ‘కేంద్ర బలగాల మోహరింపుతో అడవిబిడ్డలు తీవ్ర భయాందోళనలకు లోనవుతున్నారు. బలప్రయోగంతో కాకుండా, చర్చల ద్వారా సమస్య పరిష్కారమయ్యేలా కేంద్రం వ్యవహరించాలని ఓ ఆదివాసీ బిడ్డగా కోరుతున్నాను. ఆ జాతి బిడ్డగా వారికి అండగా నిలుస్తాను. ఆదివాసీల హక్కులు ఎవరూ కాలరాయొద్దు’ అని కేంద్రానికి సూచించారు. మావోయిస్టులతో బేషరతుగా శాంతి చర్చలు జరపాలని వామపక్ష పార్టీలు డిమాండ్ చేశాయి. ఆదివాసీ జాతిని అంతమొందించేందుకు చేపట్టిన ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలని కోరాయి. మంగళవారం సీపీఐ రాష్ట్ర కార్యాలయం మగ్దూంభవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో వామపక్ష నేతలు మాట్లాడారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ.. వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో మే 2వ తేదీన హైదరాబాద్‌లో సదస్సు నిర్వహిస్తున్నామని, ఇందులో శాంతి చర్చల కోసం కేంద్రంపై ఒత్తిడి తెస్తామని చెప్పారు. సమావేశంలో సీపీఎం నుంచి జూలకంటి రంగారెడ్డి, సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ నుంచి వేములపల్లి వెంకట్రామయ్య, సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ నుంచి కేజీ రాంచందర్, ఎంసీపీఐ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి, సీపీఐ (ఎంఎల్) నుంచి ప్రసాదన్న, సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ నుంచి రమేశ్ రాజా, ఎస్‌యూసీఐ నుంచి మురహరి, ఫార్వర్డ్ బ్లాక్ నుంచి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### మావోయిస్టులతో చర్చలు జరపాలి: ప్రజా సంఘాల డిమాండ్

ఛత్తీసగఢ్‌లోని కర్రెగుట్టల్లో నిర్వహిస్తున్న ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేయాలని, మావోయిస్టులతో కేంద్ర ప్రభుత్వం చర్చలు జరపాలని దళిత, గిరిజన, ఆదివాసీ ప్రజా సంఘాల నేతలు డిమాండ్ చేశారు. కర్రెగుట్టల్లో కేంద్ర బలగాలను వెనక్కి మళ్లించాలంటూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో హనుమకొండలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మంగళవారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర కన్వీనర్ సిద్ధబోయిన లక్ష్మీనారాయణ, కో-కన్వీనర్లు జైసింగ్ రాథోడ్, సోమా రామ్మూర్తి మాట్లాడారు. ఆదివాసీలపై జరుగుతున్న దాడిని ఆపేలా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు.

### శాంతి చర్చలకు ముందుకు రావాలి: అద్దంకి దయాకర్

కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేసి శాంతి చర్చలకు ముందుకు రావాలని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ సూచించారు. మహబూబాబాద్‌లో జాతీయ మాలమహానాడు (జేఎంఎం) ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన రాజ్యాంగ పరిరక్షణ సదస్సులో ఆయన మాట్లాడారు. టీజీవో రాష్ట్ర నాయకుడు హరికోట్ల రవి, జేఎంఎం రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ పాల్గొన్నారు.

# విద్య వ్యాపారం కాదు..!



- సరస్వతి రానురాను అంగడి సరుకుగా మారిపోతుంది
- ప్రముఖ న్యాయవాది సామాజికవేత్త బండి కనకదుర్గ

**వేద న్యూస్, రంగారెడ్డి ప్రతినిధి:**

ఒకనాడు ఎంతో పవిత్రంగా భావించి ఆరాధించి పూజించిన “సరస్వతి” రాను రాను అంగడి సరుకుగా మారిపోతున్నదని ప్రముఖ న్యాయవాది సామాజిక వేత్త బండి కనకదుర్గ అన్నారు. మంగళవారం నాడు పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేస్తూ విద్యనే కాదు విద్యతోపాటు ఏకంగా విద్యాసంస్థలు అమ్ముకునే దురదృష్టపు రోజులు దాపురించాయని అన్నారు. బాల బాలికల పుస్తకాల బరువు తల్లిదండ్రుల ధనాభారం మోయలేనంతగా పెరిగిపోతున్నాయి ఇందుకు ముందుగా నింధించాల్సింది తప్పుపట్టాల్సింది పాలకులనే అని పేర్కొన్నారు. ఈ విద్యా వ్యాపారం తెలుగు రాష్ట్రాలలోనే కాదు దేశవ్యాప్తంగా మూడు పూవులు ఆరు కాయలుగా వర్ధిల్లుతుందని లాభ సాటిగా ఉన్న ఈ వ్యాపారంలో గతంలో వ్యాపారాలు చేసిన వారు కాంట్రాక్టర్లు మరికొందరు రాజకీయ నాయకులు నేరుగా పాలు పంచుకుంటున్నారని విద్యాశాఖలో పటిష్టమైన చట్టాలు ఉన్నా అవి చట్టాల అమలు త్రికరణ శుద్ధిగా అమలు చేయగలిగిన సామర్థ్యం ఉన్న అధికారులు లేకపోవడంతో పరిస్థితి రాను రాను అగమ్యగోచరంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత విద్యా సంవత్సరం పూర్తి కావచ్చి విద్యా సంవత్సరానికి సంబంధించి అడ్మిషన్లు ప్రారంభమయ్యాయి. ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేసుకుంటున్నారు అడిగే వారు అడ్డగించేవారు కరువైపోయారు అన్నారు. వాస్తవంగా చూస్తే ఒకప్పుడు ప్రభుత్వ పాఠశాలలే తప్ప ప్రైవేటు బడులు లేవు ఎక్కడో పట్టణాలలో నగరాలలో ప్రైవేటు బడులు నడిచేవి. వాటిలో కూడా వ్యాపార దోరణులు కనిపించేవి కావు అన్నారు. లాభనష్టాలతో సంబంధం లేకుండా కేవలం సేవా దృక్పథంతో ఆ విద్యాసంస్థలు నడిచేవని పేర్కొన్నారు. నిర్వాహకులు సామాజిక బాధ్యతగా భావించి బడులను నడిపేవారు. అందువల్ల ఆనాడు ప్రైవేటు పాఠశాలలను అరికట్టవలసిన అవసరం లేకుండా పోయిందని అందుకే చట్టాల అవసరం తలెత్తలేదని ప్రభుత్వం విద్య సంస్థలు కూడా అంతో ఇంతో పటిష్టంగా నడిచేవని కానీ పరిస్థితులు మారిపో యాయని, పాలకుల అశ్రద్ధ నిధులు అవినీతి వీటన్నిటిని మించి నేతలు ఎన్ని నీతులు వల్లిస్తున్న ఎన్ని మాటలు చెబుతున్నా రాజకీయ జోక్యంతో ప్రభుత్వ విద్య నానాటికి దిగజారి పోతుందని రాబోయే రోజుల్లో పరిస్థితి ఎలా ఉంటుందో అని ఆందోళన కూడా వ్యక్తం అవుతుందని అన్నారు. బీద బిక్కి జనం ప్రైవేట్ విద్యా కోసం ఆరాటపడుతున్నారని ఏమాత్రం ఆర్థిక వసతులు లేక మరో దారి లేక వారి విధిలేని పరిస్థితిలో ప్రభుత్వ బాట పడుతున్నారని గ్రామాలలో ఈ ప్రైవేట్ వ్యాపారం గత రెండు మూడు దశాబ్దాల వరకు సోకకపోవడంతో పట్టణాలకు పంపించి చదివించే ఆర్థిక స్తోమత లేని మధ్యతరగతి ప్రజలు సైతం తప్పని పరిస్థితిలో ప్రభుత్వ విద్యపై ఆధారపడ్డారని అన్నారు. ఇప్పుడు మండల కేంద్రాలు గ్రామాలకు సైతం ఈ విద్యా వ్యాపారం విస్తరించిందని వాహనాలు పెట్టి శివారు పల్లెల నుండి సైతం పిల్లలను తెప్పించుకుంటున్నారని కూలీ నాలి చేసుకుని రెక్కాడితే కానీ డొక్కాడని నిరుపేదలు సైతం ప్రైవేటు బడిబాట పడుతున్నారని ఇక రాను రాను ప్రభుత్వం పాఠశాల భవిష్యత్తు ఏమిటి? అనేది ప్రశ్నార్థకంగా కనిపిస్తుందని అన్నారు. ఎందుకు ఈ పరిస్థితి దాపురిస్తుంది? కారకులు ఎవరు? కారణాలు ఏమిటి? అనేవి అటు అధికార వర్గాలకు కానీ ఇటు పాలకులు ఒక కానీ తెలియని విషయం కాదు అయినా ఈ దుర్మార్గపు వ్యాపారానికి అడ్డుకట్ట వేయలేకపోతున్నారు. ఒకపక్క మధ్యాహ్న భోజనం లాంటి ఎన్నో ఆశలు చూపుతూ ఉచితంగా పుస్తకాలు ఇచ్చి బోధన చేస్తున్న ప్రైవేటు పాఠశాలలకు రావడానికి ఇష్టపడక డబ్బులు చెల్లించి ప్రైవేటు పాఠశాలల వైపు ఎందుకు మక్కువ చూపుతున్నారో పరిశీలించవలసిన తరుణం ఇది అని అన్నారు. ప్రభుత్వాలు ఏమీ చేయడం లేదని చెప్పడం లేదని ప్రభుత్వ పథకాలు ఆశయాలు కాగితాల వరకు బాగానే ఉంటున్నాయి. కానీ ఆచరణకు వచ్చేసరికి అసలు సమస్య ప్రారంభమవుతుందని అన్నారు. తెలుగు రాష్ట్రాలలో అన్ని పాఠశాలలో కలిపి ఒకటవ తరగతిలో దాదాపు 40 లక్షల మందికి పైగా చేరుతున్నారు. వారిలో 50 శాతం కూడా ఉన్నత విద్యకు చేరుకోలేకపోతున్నారు. రకరకాల కారణాలతో ప్రాథమిక విద్యా దశలోనే లక్షలాదిమంది బాలబాలికలు ఎందరో ఉన్నారని ప్రభుత్వాలు బడిబాట అంటూ మళ్ళీ పాఠశాలలో చేర్పించే ప్రయత్నాలు చేస్తున్న అవి ఆశించిన ఫలితాలు ఇవ్వడం లేదని అన్నింటికంటే ముఖ్యంగా ప్రభుత్వం పాఠశాలలలో కనీస వసతులు కొరతగా తీవ్రంగా కనిపిస్తున్నాయని, మంచినీరు మరుగుదొడ్ల వంటి కనీస వసతులు లేకపోవడంతో బాలబాలికలు పడుతున్న ఇబ్బందులు అన్నీ కావని పాలకులు మాటలలో చెబుతున్నట్లుగా చేతలలో చూపించలేకపోతున్నారని దేశాభివృద్ధికే కాదు మానవజాతి అభ్యున్నతికి విద్యే పునాది అనడంలో అతిశయోక్తి లేదు అని బండి కనకదుర్గ పేర్కొన్నారు.

# భూ భారతితో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

**మొదటి పేజీ తరువాయి**

అధికారులే అందజేస్తారని అన్నారు. భూ సమస్యలు శాశ్వతంగా.. సులువుగా పరిష్కారమయ్యే విధంగా భూభారతి చట్టం రూపొందించినట్లు చెప్పారు. ఈనెల 30 వరకు అన్ని మండలాల్లో భూభారతి చట్టంపై రైతు అవగాహన సదస్సులు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ప్రతి జిల్లాలో పైలెట్ గా ఒక మండలాన్ని ఎంపిక చేసుకొని భూ భారతి చట్టం ద్వారా పరిష్కార మార్గాలను అధికారులు తెలియజేస్తారన్నారు. జూన్ రెండవ తేదీన రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఇందిరమ్మ ప్రభుత్వం మండలాల్లో భూభారతి చట్టం సదస్సును నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. జూన్ మూడవ తేదీన ప్రతి రెవెన్యూ గ్రామానికి ప్రతి భూ సమస్యల పరిష్కారానికి చట్టం ద్వారా అవగాహన సదస్సులను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో చట్టాలను అమలు చేసే బాధ్యత అధికారులపై ఉందని పేర్కొన్నారు. రైతుల భూ సమస్యలను పరిష్కరించేందుకు తీసుకువచ్చిన భూభారతి చట్టం అమలులో అధికారులు ఎలాంటి తప్పులు చోటు చేసుకోకుండా బాధ్యతగా వ్యవహరించాలన్నారు. అధికారులు ఎక్కడైనా తప్పు చేసినట్లయితే చర్యలు ఉంటాయన్నారు. సాదా బైనామా దరఖాస్తులను కూడా భూభారతి చట్టం ద్వారా పరిష్కారం అవుతాయన్నారు. భూభారతి చట్టం ద్వారా పేద ప్రజలకు తప్పనిసరిగా న్యాయం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో భూ సమస్యల పరిష్కారం కోసం తీసుకువచ్చిన భూభారతి చట్టం రైతుల చుట్టమని పేర్కొన్నారు. న్యాయమైన ప్రతి సమస్యను అధికారులు పరిష్కరించాలని సూచించారు.

రాబోయే నాలుగు సంవత్సరాలలో ఇందిరమ్మ ఇండ్ల విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని, 20 లక్షల ఇళ్లను కట్టించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకెళ్తుందన్నారు. మొదటి విడతలో నాలుగు లక్షల ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వం అత్యంత నిరుపేదలకు అందిస్తుందన్నారు. తమది పేదల ప్రభుత్వం అని పేర్కొన్నారు. పేదవాడి ప్రభుత్వము. సన్న బియ్యం మాదిరిగానే భూభారతి చట్టంతో ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందన్నారు. ఇచ్చిన ప్రతి హామీని ఎన్ని ఇబ్బందులు ఉన్నా అంకితభావంతో ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. అనంతరం రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ఆత్యంత ప్రతిష్టాత్మకమైన భూభారతి చట్టం ప్రయోజనాలు సామాన్య ప్రజలకు చేరినప్పుడే దానికి సార్థకత ఏర్పడుతుందని అన్నారు. రైతులు, ప్రజల మేలు కోసం ఈ చట్టాన్ని తీసుకువచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. భూ సమస్యలు లేని రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దాలన్న లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామని అన్నారు. భూ భారతి చట్టంపై ప్రజల్లో అవగాహన కల్పించడంతోపాటు, పకడ్బందీగా అమలు చేయాలన్న లక్ష్యంతో జిల్లాలోని అన్ని మండలాల్లో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

### సన్న బియ్యం లబ్ధిదారుడి ఇంట్లో భోజనం

వరంగల్ జిల్లా జిడబ్ల్యుఎంసి పరిధిలోని బి.ఆర్ నగర్ లో సన్న బియ్యం లబ్ధిదారుల గృహంలో కుటుంబ సభ్యులతో కలిసి మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద, వర్ధన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు కె.ఆర్. నాగరాజు, జిడబ్ల్యూఎంసి కమీషనర్ అశ్విని తానాజీ వాకాడే భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖేడే, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, కార్పొరేటర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, రెవెన్యూ, సంబంధిత శాఖల అధికారులతో పాటు వరంగల్, ఖిలా వరంగల్ మండలాల్లోని రైతులు, ప్రజలు పాల్గొన్నారు.



## సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం

**వేద న్యూస్, నల్లగొండ ప్రత్యేక ప్రతినిధి :**

ముఖ్యమంత్రి సహాయనిధి పథకం నిరుపేదలకు వరం లాంటిదని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. వేములపల్లి మండలం ఆమనగల్లు గ్రామానికి చెందిన తాజా మాజీ గ్రామపంచాయతీ రెండవ వార్డు సభ్యులు ముండ్ల కళ్యాణ్ యాదవ్ ఇటీవల అనారోగ్యానికి గురై ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందాడు. శ్రీశ్రీశ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ తాళ్ల వెంకటేశ్వర్లు, తాజా మాజీ సర్పంచ్ వల్లంపట్ల ఝాన్సీ ప్రవీణ్ కుమార్ సహాయంతో ఆర్థిక సహాయం కోసం సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నాడు. ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి సహకారంతో సీఎం సహాయ నిధి నుండి మంజూరైన రూ.50 వేల చెక్కును అందజేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండ సాయి యాదవ్, మున్నా ఆఖిల్ యాదవ్ పాల్గొన్నారు.

Edited, Printed, Published and Owned by Lingabatthini Krishna Printed at Bhavani Enterprises, H.No 16-6-198/B, Perukawada, Warangal, 506002, Telangana State. Published at H.No. 17-3-180, Near Rama Swamy Temple, Warangal Dist, 506002 Telangana State. Editor : Lingabatthini Krishna, Phone : 9701923260. e-Mail : vedhanews22@gmail.com. RNI No : TELTEL/2022/83073